# చంద్రబాబుపై రాళ్లు విసిరిన వైసీపీ గూండాలను కఠినంగా శిక్షించాలి

## - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబుపై వైసీపీ గూండాలు దాడిని చేయడానికి రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. పులివెందులలో ప్రజలు చంద్రబాబుకు జనం నీరాజనం పట్టిన నేపథ్యంలో వైసీపీ పార్టీ నేతలు గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ గూండాలను రెచ్చగొట్టించి చంద్రబాబుపై రాళ్లు రువ్వించి చిత్తూరు జిల్లాలో సభను భగ్నం చేయడంలో భాగంగానే ఇలాంటి నీచపు చర్యకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఇప్పటికే ఎన్నో రకాలుగా అనేక కార్యక్రమాలను అడ్డుకున్న టీడీపీ పార్టీలో కార్యకర్తల్లో మనోధైర్యం సడలకుండా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వస్తుండడంతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు. రోజురోజుకి ప్రభుత్వంపై వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో విసిగుచెంది టీడీపీ పార్టీ పట్ల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని వైసీపీ కుతంత్రాలకు సరైన బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా చంద్రబాబుపై రాళ్లు రువ్విన వైసీపీ రౌడీ మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంలోని అంచనాలకు మించి చంద్రబాబు పర్యటన విజయవంతం కావడంతో చిత్తూరు జిల్లాలోనైనా అడ్డుకట్ట వేయడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రౌడీ ఇజంతో అడ్డుకట్ట వేయాలన్న దురాలోచన ఈ చర్యకు ఉపక్రమించారని ఆయన ఆరోపించారు. వైసీపీ గూండాలను శిక్షించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

## మొన్న తల్లి, నేడు తండ్రి మృతితో అనాదలైన చిన్నారులు



మృతిచెందిన భార్యా, భర్తలు మంజుల, నాగార్జునల ఫైల్‌ఫోటో



అనాధలైన చిన్నారులు

**బత్తలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని గుమ్మళ్లకుంట బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో మొన్న తల్లి, నేడు తండ్రి మృతితో అనాధలైన ముగ్గురు చిన్నారులు. వివరాలలోకి వెళితే అనంతపురం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో కాపురముంటున్న నాగార్జున(34), మంజుల(30) దంపతులు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి విష్ణుప్రియ, హరిప్రియ, మధుప్రియ అనే ముగ్గురు చిన్నారులు, గత శనివారం మంజుల మేనత్త మృతిచెందిన విషయం తెలిసి ద్విచక్రవాహనంలో తనకల్లు మండలం సిఆర్ పురంకు బయలుదేరారు. ద్విచక్రవాహనం మండలంలోని గుమ్మళ్లకుంట బస్టాప్ వద్దకు చేరగానే ఎదురుగా వస్తోన్న ఆటో ఢీకొనింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగర్జున, మంజులను స్థానికులు బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అనంతపురం, ఆక్కడి నుండి కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంజుల మంగళవారం మృతిచెందగా, నాగార్జున శుక్రవారం మృతిచెందినట్లు తెలిపారు. వీరి మృతితో చిన్నారులు అనాధలయ్యారు. బత్తలపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు కర్నూలుకు వెళ్లినట్లు తెలిపారు.

# రైలు నుండి కాలుజారి రాఘవంపల్లివాసి మృతి





మదనపల్లిలో మృతిచెందిన ఈశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఫైల్‌ఫోటో

**బత్తలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని రాఘవంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తిరుపతికి రైలులో శుక్రవారం ప్రయాణిస్తూ మదనపల్లి వద్ద కాలుజారి కిందపడి మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి(52) తిరుపతిలో వున్న వ్యానును తీసుకువచ్చేందుకు రైలులో వెళుతున్నాడు. మదనపల్లి సిటిఎం రైల్వేస్టేషన్‌లో రైలు దిగి ఎక్కే సమయంలో కాలుజారి కిందపడి అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని జేబులో వున్న ఆధారాలను బట్టి గ్రామస్థులకు రైల్వే పోలీసులు సమాచారమందించారు. విషయం తెలియగానే మృతుని కుటుంభసభ్యులు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె వున్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగిన చిన్న సరిగెత్తు

## - భక్తులతో కిటకిటలాడిన పీర్ల చావిళ్లు




కొలువైన చిన్న లాలుస్వామి పీర్లు

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఉరవకొండ ప్రాంతంలో చిన్న పీర్ల పండుగ వైభవంగా జరుగుతోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక చోట్ల పీర్ల చావిళ్లతోపాటు వీధివీధిన తడికెలతో శిబిరాలు ఏర్పాటు చేసి పీర్లను కొలువు దీర్చిన విషయం తెలిసిందే. పెద్ద పీర్ల పండుగను ఎంతమాత్రం తగ్గకుండా స్థానికులు, ముఖ్యంగా యువత పండుగలో పాలు పంచుకొంటూ పీర్ల చావిళ్లను సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. చిన్న సరిగెత్తు సందర్భంగా శుక్రవారం భక్తులు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య పీర్ల చావిళ్లకు వెళ్లి పానకాలు సమర్పించి, చక్కెర తులాభారాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని స్థానిక 4వ వార్డు ఉప్పరవీధిలోని పీర్ల చావిడిలో చిన్న లాలుస్వామి పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడానికి ఎగబడ్డారు. ఆదివారం పెద్ద సరిగెత్తు జరుగనుండగా సోమవారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండ ప్రవేశం జరుగనుండగా అదేరోజు సాయంత్రం పీర్లు జలధికి తరలనున్నాయి.

# పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారు.. వారి గోడు మీకు తగలక మానదు..!

## -ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్స్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ డిప్యూటీ సెక్రెటరీ కె.రాంమోహన్‌రెడ్డి -ఈ-రికార్డు, మ్యానువల్ రికార్డులకు పొంతనే లేకపోవడం, స్టాక్ రిజిస్టార్ల నిర్వాహణ తీరుపై ఆగ్రహం -రాగులపాడులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ డిప్యూటీ సెక్రెటరీ (అకడమిక్) కె.రాంమోహన్‌రెడ్డి



హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోంచేస్తున్న ఏపిటీడబ్ల్యూఇఐఎస్ డిప్యూటీ సెక్రెటరీ కె.రాంమోహన్‌రెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మీ పిల్లలనైతే ఇలాగే, ఇంత నిర్లక్ష్యంగా చూసుకుంటారా వారి జీవితాలను నాశనం చేస్తున్నారు మీకు వారి గోడు తగలక మానదని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్స్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ డిప్యూటీ సెక్రెటరీ (అకడమిక్) కె.రాంమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్ద గుంతకల్లు ప్రధాన రహదారికి పక్కన గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గురుకులానికి చేరుకున్న ఆయన తొలుత రికార్డులను పరిశీలించి ఆపై తరగతులకు వెళ్లి పాఠాంశాలపై విద్యార్థులకుగల అవగాహనపై ప్రశ్నలువేసి తెలుసుకున్నారు. హాస్టల్‌లో మధ్యాన్నం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ-రికార్డు (ఆన్‌లైన్)లకు మ్యానువల్ రికార్డులకు ఒకదానితో ఒకటి పొంతన లేకపోవడాన్ని గుర్తించిన ఆయన మ్యానువల్ రికార్డులో భారీగా వ్యత్యాసాలను గుర్తించారు. స్టాక్ రిజిస్టర్లు, ప్రొవిజినల్, వెజిటేబుల్ రికార్డులు నిర్వహణ సరిగా లేకపోవడాన్ని గుర్తించి సిబ్బందిని మందలించారు. రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ అస్తవ్యస్థంగా ఉండటాన్ని, పిల్లలకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడం, విద్యా బోధన సైతం అధ్వాన్నంగా ఉండటంపై ఆయన అసహనం వక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ కె.రాంమోహన్‌రెడ్డి తనను కలిసిన విలేఖరులతో మట్లాడుతూ గురుకులంకు 320 సీట్లు కేటాయించగా 3 నుంచి 10వ తరగతి వరకు 151 సీట్లు భర్తీకాగా ఈరోజు 125 మంది గురుకులంలో ఉన్నారన్నారు. ఒక్కో తరగతికు 40 సీట్లు ఉంటాయని ఇందులో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 1 సీటు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అయితే ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా బీసీ, ఎస్సీలకు సీట్లు ఎక్కువగా ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. ఎగువ తరగతుల్లో మిగిలి పోయిన సీట్లను తప్పక ఎస్టీ విద్యార్థులతోనే భర్తీ చేయాల్సి ఉంటుందని ఇక్కడ నిబంధనలు అమలు జరుగలేదని స్పష్టమౌతోందన్నారు. ఈ ఏడాది మే నుండే హాస్టల్ అడ్మినిస్ట్రేషన్ గురుకులం ప్రిన్సిపాల్ పరిధిలోకి వచ్చిందని నిర్వహణలో లోపాలు సరిదిద్దుకొని పరిస్థితి మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇక్కడి వాస్తవ విషయాలపై ప్రిన్సిపల్ సెక్రెటరీకు సమగ్ర నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట డేటా ఎంట్రీ ప్రోగ్రామింగ్ అధికారి వెంకటరమణ, గురుకులం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాల్య నాయక్ సిబ్బంది ఉన్నారు. అనంతరం ఆయన ఉరవకొండ పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకులాన్ని సందర్శించారు.

# రాకెట్లలో గడప గడపకు మన ప్రభుత్వం

## -హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



రాకెట్ల గ్రామంలో లబ్దిదారులకు బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. తన స్వగ్రామంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరుకాగా స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకొని గడిచిన నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత లబ్దిని వివరించే బ్రోచర్లను లబ్దిదారులకు అందజేసి కాలనీల్లో ఏవైనా సమస్యలున్నా అంటూ ఆరాతీసి సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సుభిక్ష పాలన నేడు దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. జగన్‌ను మరోమారు ఆశీర్వదించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని రాష్ట్రంలో 175కు 175 స్థానాలు సాధించాలన్న లక్ష్యం నెరవేరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, ఎంపీడీఓ కె.వరలక్ష్మి, మాజీసర్పంచ్ యం.అశోక్‌కుమార్, మాజీఎంపీటీసీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నాగభూషణ, వైసీపీ నాయకులు నాగరాజు, ఆమిద్యాల రాజేష్, రామిరెడ్డి, ఆసీఫ్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య

## -రెండు నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధురాలు



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు బోయ గడ్డం నాగమ్మ

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన బోయ గడ్డం నాగమ్మ (75) అనే వృద్ధురాలు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెకు నెల రోజుల క్రితం పక్షవాతంతో కూడా తోడు కావడంతో జీవితంపై విరక్తి చెందిన ఇంట్లో కుటుంబ సభ్యులెవరూ లేనిసమయంలో చీరతో ఇంటి పైకప్పు కొక్కానికి ఉరి బిగించుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త సిద్దప్ప, ముగ్గురు కొడుకులు, కుమార్తె ఉన్నారన్నారు. మృతదేహానికి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో టీడీపీ ధర్నా

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ శుక్రవారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 రోజులు గడుస్తున్నా పట్టణంలో నీటి సరఫరా జరుగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని ఫిల్టర్ బెడ్డు పాడైపోయి నీరు శుద్ధి కావడంలేదని సంవత్సరాల కాలంగా కుళాయిలకు తాగడానికి వీలులేని మురికినీటినే సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. డీఈఈ అంజుమన్ సఫ్రిన్ ఆందోళనకారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

## - పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం.. సాకే ఉమారాణి
## - పెనుకొండలో వ్యక్తిగత కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న సాకే ఉమారాణి



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సానే ఉమారాణి

**పెనుకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కార్యకర్తలకు అండగా ఉంటామని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వైఎస్ఆర్‌సిపి నాయకులు సానే ఉమారాణి అన్నారు. శుక్రవారం పట్టణంలో సాకే ఉమారాణి వ్యక్తిగత కార్యాలయం ప్రారంభించారు. అనంతరం మడకశిర రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే కార్యాలయం ప్రారంభించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు అధికంగా ఉన్నరన్నారు. రెవెన్యూ పోలీస్‌స్టేషన్లలో తదితర కార్యాలయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సహాయం చేసేందుకు ముందు ఉంటున్నామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి విజయ ఢంకా మోగిస్తుందని ఆమె అన్నారు. వినుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఎవరిని నియమించిన కలిసి కట్టుగా నపి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, అశ్వర్థమ్మ, తుంగోడు హనుమంతురెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ద్విచక్ర వాహన ర్యాలీతో.. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శెట్టిపల్లి నుంచి సుమారు 40 ద్విచక్ర వాహనాల్లో 100 మంది ర్యాలీగా కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అభజవృద్ధి కోసం సానే ఉమారాణి వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైకాపా పెనుకొండ కోటపై మరోమారు జెండా ఎగరేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి పెనుకొండ కోటపై మరోమారు జెండా ఎగురవేసేందుకు పోరాటం చేస్తామన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



సంపూర్ణపోషణ కిట్లను అందిస్తున్న దృశ్యం

**మడకశిర ఆగష్టు 04 ప్రభాతవార్త; :** మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ గంగమ్మ నాగరాజు తల్లి బిడ్డకు అధిక పోషకాలను అందించే ఆహారం కిట్లను అందిజేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు ఎంతోఅమూల్యమైనవని ప్రసవంఅనంతరం బిడ్డకు ముర్రుపాలు తాగిస్తే పిల్లలకు అమృతంలా పనిచేస్తాయని బాలింతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు ప్రభాకర్, గొల్ల చిన్న, అంగన్వాడి టీచర్లు సిద్ధగంగమ్మ, నాగమణి, మంజమ్మ, ఉష మరియు గర్భిణీస్త్రీలు, బాలింతలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మోరుబాగులలో తల్లిపాల వారోత్సవాలు

## - ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచు తిప్పేస్వామి



రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచు తిప్పేస్వామి

**గుడిబండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోరుబాగులు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న టేక్ హోం రేషన్ కిట్లను బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని మోరుబాగుల్ సర్పంచు తిప్పేస్వామి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలింతలు బిడ్డలకు తల్లిపాలు మాత్రమే పట్టాలని డబ్బాపాలు పట్టకూడదని, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం అందిస్తున్న టేక్‌హోం రేషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు రేణుకమ్మ, శారదమ్మ, సునీత, శైలమ్మ, అంజినమ్మ, సవిత తదితర మహిళలు పాల్గొన్నారు.

# రాచర్ల గ్రామంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి

## -ఇంటింటికీ వెళ్లి దోమల నివారణకే మందు స్ప్రే చేయించిన డి.ఓబులు

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాచర్ల తండా గ్రామంలో శుక్రవారం జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు పర్యటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన సహాయ మలేరియా అధికారి కె.సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి, సూపర్‌వైజర్ తిరుపాల్‌బాయి సిబ్బందితో కలిసి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కీటక జనిత వ్యాధులు, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. దోమలు అభివృద్ధి చెందే అవకాశంవున్న ప్రదేశాల్లో దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ప్రతి శుక్రవారం తప్పక డ్రై డే పాటించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున జాగ్రత్తగా వ్యవహరించాలని దోమలు కుట్టకుండా దోమ తెరలు, మస్కిటో కాయిల్స్, ఓడోమాస్ క్రీములు వినియోగించాలని, వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు 91 యూనిట్ల పెరటికోళ్ళు పంపిణీ

## -గర్భవతులు, బాలింతర ఆరోగ్యం కోసమేనన్న ఏపీఎం గుణశ్యామ్



పెరటి కోళ్ళు, దాణాను పంపిణీ చేస్తున్న ఏపీఎం

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** వజ్రకరూరు చంద్రోదయ మండల సమాఖ్య పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు వైకేపీ అధికారులు శుక్రవారం 91 యూనిట్ల అశ్సీల్ పెరటి కోళ్ళను, దాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకేపీ ఏపీఎం గుణశ్యామ్ మాట్లాడుతూ గర్భవతులు, బాలి ంతల పోషణకై పెరటి కోళ్ళను ఒక్కో యూనిట్ విలువ 4,720 రూపాయలుకాగా అందులో 3 పుంజులు, 8 పెట్టలు ఉంటాయని వాటితోపాటు 30 కేజీల చొప్పున దాణా, మెడికల్ కిట్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకేపీ సీసీలు ఓబులేసు, రామాంజినేయులు, రామనందు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# 80శాతం రాయితీతో విత్తనాలిస్తాం.. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి

## -రైతులకు సూచించిన జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ -చిన్నముష్టూరు ఆర్బీకే తనిఖీ, వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహణ



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఖరీఫ్ పంట కాలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశెనగ పంట పెట్టుకోని రైతులకు 80శాతం రాయితీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు సరఫరా చేస్తామని వాటిని సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మ సూచించారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఉదయం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించి రైతులకు ఖరీఫ్ పంటల సాగుపై పలు సూచనలు సలహాలు ఇస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. మండలంలో ఖరీఫ్ పంటల సాగు వివరాలను తెలుసుకున్న ఆమె రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ విత్తనాలు ఏవి కావాలో ఇండెంట్ పంపాలని అధికారులకు సూచించారు. పీఎం కిసాన్ కింద ఈకేవైసీ చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే రెండు రోజుల్లో పూర్తీ చేసుకోవాలన్నారు. ఖరీఫ్ పంట సాగు నమోదును కూడా ప్రారంభిస్తున్నామని రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ సిలెండర్ పేలుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## -అందజేసిన వినూత్న ఫెర్టిలైజర్స్ ఉద్యోగులు, గ్రామ పెద్దలు



ఆర్థిక సాయం అందిస్తున్న వినూత్న ఫర్టిలైజర్స్ ఉద్యోగులు, గ్రామ పెద్దలు

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రెండు వారాల క్రితం గ్యాస్ సిలెండర్ పేలడంతో మృతి చెందిన, గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్దతండా గ్రామానికి చెందిన మహిళల కుటుంబాలకు విన్నూత్న ఫెర్టిలైజర్స్ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఆర్థిక సాయం అందించారు. ప్రమాదంలో రమావత్ సరోజమ్మ అనే మహిళ చికిత్స కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె కుటుంబానికి 40,050 రూపాయలు, అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సబావత్ సరోజమ్మ కుటుంబానికి 12,000 రూపాయలు, దేవమ్మ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటేష్‌నాయక్, భానునాయక్, అంజి, గోపాల్, ఢాక్య, దీప, దున, నూరే నాయక్, గోపి, వెంకటేష్, పుల్ల, రామచంద్ర, సామా, జైసూర్య, బి.నాగరాజు, దేవిలాల్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ, పురుషుల నిష్పత్తిలో గణనీయమైన తేడాలు ఆందోళనకరం

## -కేజీబీవీలో నిర్వహించిన అవగాహన సదస్సులో పి.కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** నవాజనంలో స్త్రీ, పురుషుల నిష్పత్తిలో భారీ తేడాలు ఉన్నాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ తేడాల కారణంగా ఎన్నో అనర్థారాలు జరిగే అవకాశాలుంటాయని పి.కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ అన్నారు. పట్టణంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు విద్యార్థినులకు పీసీ పీఎన్‌డీటీ చట్టం 1994పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది మగపిల్లవాడే వారసుడిగా ఉండాలన్న మూఢ నమ్మకంతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని కడుపులో ఉన్నది ఆడబిడ్డని తెలితే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. పీసీ పీఎన్‌డీటీ చట్ట ప్రకారం పరీక్షలు చేయించుకున్న, చేసిన వారు శిక్షార్హులవుతారన్నారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసులుగా స్వీకరించినపుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానంగా ఉంటుందన్నారు. బాల్య వివాహాలు కూడా చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలవల్ల ఎన్నో ఆరోగ్యపరమైన, కుటుంబ పరమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, స్టాఫ్ నర్సు నాగలక్ష్మి, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# కెకె పాళ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం - ఎమ్మెల్యే



ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

**గుడిబండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ క్రమంలో ప్రజలు గ్రామంలోని పలు సమస్యలను ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సిమెంటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, స్థానిక సర్పంచు జగదాంబ కిష్టప్ప, ఎంపిటిసి సుశీల, తహాశీల్దారు నాగభూషణం, పరిపాలన అధికారి నారాయణప్ప, విద్యుత్ ఎఈ విశ్వనాథ్, విఆర్‌ఓలు త్యాగరాజు, దీపారాణి, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు ఎంజారేగౌడ్, రంగస్వామి, లక్ష్మినారాయణ, ఫీల్డ్ అసిస్టెట్లు జయరామ్, ఆనంద్, డీలర్ కాంతరాజు, యానిమేటర్ మంజునాథ్, నాయకులు శ్రీధర్‌మూర్తి, లాయర్ గోపాల్‌రావు, రామచంద్ర, శంకరప్ప, నాగేష్, పాండు, కొంకల్లు రమేష్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

05ATP04_05ATP04.qxd 05-08-2023 AM 12:18 Page 1



## అపోహలు నమ్మకండి - అండగా నేనుంటా - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని గుడ్డంపల్లితాండా వద్ద నిర్మిస్తున్న జిల్లేడుబండ ప్రాజెక్ట్‌ను శుక్రవారం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సందర్శించారు. ఆయన రాక సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లేడుబండ ప్రాజెక్ట్ పనులను పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ కింద ముంపుకు గురవుతున్న భూముల రైతులు ఎవరో చెప్పే అపోహలు నమ్మవద్దని ముంపుబాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎవరూ అపోహలు చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో 0.48 టిఎంసిల నీటి నిల్వ వున్న ఈ ప్రాజెక్ట్‌కు వైసిపి ప్రభుత్వం వచ్చాక 2.48 టిఎంసిల నీటిని నిల్వ వుంచడానికి ఈ జిల్లేడుబండ ప్రాజెక్ట్ నిర్మాణదశలో వుందన్నారు. ప్రభుత వ్వం ముంపుబాధితులకు ప్రతి ఎకరాకు రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తుందని ప్రస్తుతం వున్న భూమి విలువ ప్రకారం ప్రభుత్వం అంచనా వేసి రైతులను ఆదుకుంటుందన్నారు. అయితే కొంతమంది రైతులను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రభుత్వం తక్కువ ధర అందిస్తుందని ప్రభుత్వం ఎకరాకు అందించే ధర ప్రస్తుతం ముదిగుబ్బ పట్టణ కేంద్రంలో ఒక సెంటు కూడా కొనలేరన్నారు. రైతులు నష్టపోకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్ చార్జ్ ఇందుకూరు నారాయ ణరెడ్డి, మల్లాగుండ్ల భాస్కర్, వైస్ఎంపిపి గడ్డం వెంకటేశ్వ ర్‌రెడ్డి, జెడ్పిటిసి సేవియా నాయక్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

## ఎమ్మెల్యే రేస్‌లో ఒక మహిళా అభ్యర్థి పేరు...
### - అవకాశం ఇస్తే తన సత్తా నిరూపించుకుంటా అంటున్న కల్పలతారెడ్డి
### - మండల ప్రజలలో మారుమ్రోగుతున్న పేరు

నంబులపూలకుంట, ఆగస్టు 4, ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే రేస్‌లో ఎవరున్నారు... అభ్యర్థి ఎవరూ.. నాయకులు, కార్యకర్తలు ఎవరికీ వస్తే బాగుంటుందని తరుణంలో మండల ప్రజల మనస్సులో ఒక మహిళ పేరు బయటికి వినిపిస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యే రేస్‌లో కదిరి నియోజకవర్గంలో చాలా మంది పోటీ పడుతున్న సమయంలో ఎమ్మెల్యే రేస్‌లో ఎంఎల్‌సి కల్పలారెడ్డి ఉన్నట్లు వారి సన్నిహితులు, పార్టీ శ్రేణులు, ఆమె తరుపు నాయకులు, కార్యకర్తలు చెవులు కొరుక్కుంటున్నారు. కల్పలతారెడ్డి ప్రస్తుత ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి సతీమణి, జిల్లా పరిషత్ చైర్మెన్ కులశేఖర్‌రెడ్డి కుమార్తె, రాజకీయ మూలాల ఉన్న కుటుంబం నుండి వచ్చిన ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నాన్ లోకల్ అభ్యర్థిగా పోటీ చేసి తన సత్తా చాటుకున్నారు. ఎమ్మెల్సీగా విజయం సాధించినప్పటి నుండి ఇప్పటి వరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందున్నారు. 1998 డిఎస్‌సి ఉపాధ్యాయులకు యంటిఎస్ క్రింద ఉద్యోగాలు ఇప్పించడంలో, మహిళా ఉపాధ్యాయుల చైల్డ్ కేర్ లీవుల విషయంలో అలా ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలలో ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ తన కర్తవ్యం నెరవేర్చుతున్నారు. కల్పలతా రెడ్డి చక్కటి మధు స్వభావం కలిగి సావధానంగా సమస్యలు వినడం, సమస్యలను పరిష్కరిచేదాకా పట్టువీడని విక్రమారు ్కడిలా వదిలిపెట్టకపోవడం, ఉపాధ్యాయులు సమస్యలతో విజయవాడకు వెళితే సమస్యలు ఓపికగా విని ఉపా ధ్యాయులు తిరిగి వారి గమ్యస్థానాలకు వెళ్ళేవరకు వారిని పర్యవేక్షించే గుణం కలవారని, ఎమ్మెల్యే రేస్‌లో కల్పలతా రెడ్డి పేరు వినిపిస్తుండటంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంఎల్‌ఏ రేసులో ఇప్పటికే ఎంతో మంది పేర్లు వినిపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మారుమ్రోగుతుంటంతో ప్రజలు ఎమ్మెల్యే రేసులో కల్పలతారెడ్డి ఉంటే బాగుంటుందని మండలంలోని వారి కార్యకర్తలు,నాయకులు గుసగుసలాడుతున్నారు. వర్గాలకు అతీ తంగా తొలి మహిళా ఎమ్మెల్యేగా అవకాశం వస్తే తాను ఏమిటో నిరూపిం చుకోవడానికి సిద్దంగా ఉన్నట్లు కల్పలతారెడ్డి తమ అనుచరులతో ప్రస్తావిం చినట్లు తెలుస్తోంది. కల్పలతారెడ్డి భర్త విద్యాశాఖలో ముఖ్య అధికారి, కదిరి ప్రాంత ఉద్యోగులతో సత్సంబందాలు కల్గిన వ్యక్తి, రాజకీయంగా తండి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా పనిచేసిన అనుభవం, ఎమ్మెల్సీగా అనుభవం, సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర, తొలి మహిళా అభ్యర్థిగా కదిరి ప్రాంతంలో రంగప్రవేశం, వర్గపోరులో అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తి, ముఖ్యమం త్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం, పై విషయ వర్గీకరణ వల్ల ఏ నిమిషంలోనైనా కదిరి తెరమీదకు వచ్చే అవకాశం ఉన్నట్లు విశ్వనీయ వర్గాల ద్వారా సమాచారం అందినట్లు మండలంలో ప్రజలకు చెప్పుకుంటున్నారు.


ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

నల్లచెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలన చేసి పెండిం గ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్పై వరలక్ష్మికి సూచించారు. మండలంలో శాంతి భద్రతను, అసాంఘీక కార్యకలాపాలను నివారించాలన్నారు. అనంతరం మండలంలో గంజాయి కర్నాటక మద్యం, గుట్కా, చైనీఖైనీ వాటిపై నిఘా పెట్టాలని సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీలో కదిరి డిఎస్పి శ్రీలత, కదిరి రూరల్ సిఐ శివశంకర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి మాధవరెడ్డి

## తహశీల్దార్ రెడ్డిశేఖర్‌కు ఘనసన్మానం

అమడగూరు,
ఆగస్టు 4 ప్రభాతవార్త

అమడగూరు మండలం నుండి ఒడిసికి బదిలీ అయిన తహశీల్దార్ రెడ్డిశేఖ ర్‌కు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో వివిధ శాఖల అధికారులు శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి గజ్జల ప్రసా ద్‌రెడ్డి, జెడ్పిటిసి కవితశంకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీవిరమణలు సహజమేనన్నారు. తహశీల్దార్ రెడ్డిశేఖర్ ఎంతో ఓర్పుతో నేర్పుతో ఎటువంటి సమస్య వచ్చినా ఉన్నతాధికారులకు తెలియ పరిచి నిర్ణయం తీసుకుని వారి ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. అమడగూ రులో దాదాపు నాలుగు సంవత్సరాల పాటు విధులు నిర్వహిస్తూ ఎన్నో పెండింగ్‌లో వున్న భూసమస్యలు, గృహ సమస్యలను తగ్గరుండి పరిష్కరించారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ నందిని, రాష్ట్ర బటరాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, ఒడిసి ఆర్ఐ నాగేంద్ర, సూర్యప్రకాష్‌రావు, వైసిపి మాజీ కన్వీనర్ శేషురెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ కులశేఖర్‌రెడ్డి, సర్పంచు సురేందర్‌రెడ్డి, సర్వేయర్ రాఘవేంద్ర, విఆర్ఓలు మోదిన్‌ఖాన్, నాగప్ప, హరి, బాష, విఆర్ఎలు నాగేష్, మంజునాథ, శ్రీరాంరెడ్డి, సాయి, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, ఉత్తప్ప, ఆది, నాగరాజు, నరసింహారెడ్డి, వాసుదేవరెడ్డి, రవిరెడ్డి, సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఎన్ఆర్‌జి సిబ్బంది, వైకెపి సిబ్బంది, అధికారులు, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ రెడ్డిశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## చంద్రబాబుపై దాడి హేయమైన చర్య
### - క్లస్టర్ ఇన్‌చార్జ్ మల్లికార్జున

తనకల్లు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా పుంగనూరు, తంబళ్ళపల్లి నియోజకవర్గాలలో టిడిపి పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు మీద దాడి చేయడం హేయమైన చర్యని తనకల్లు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్ళపల్లి నియోజకవర్గం అంగళ్ళ వద్ద చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డగించేందుకు వైసిపి నాయకులు నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన తెలపడంతో పాటు టిడిపి నాయకులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అలాగే పుంగనూరులో వైకాపా, టిడిపి కార్యకర్తల మధ్య రాళ్ళదాడులు ప్రేరేపించడం చాలా దురదృష్టకరమన్నారు.


క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజి మల్లికార్జున

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సమావేశం

అమడగూరు,
ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు శుక్రవారం ఎంఇఒలు జిలాన్‌బాష, సంపూర్ణలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ పాఠశాలల ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యాబో ధన అందించాలన్నారు. అలాగే కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలని, మెరుగైన విద్యను అందించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యా యుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నల్లమాడ ఆగస్టు 04 ప్రభాతవార్త,

చేసిన అప్పులను తీర్చలేక పురుగుల మందుతాగి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని కొత్తపల్లితండాకు చెందిన డుంగావత్ శ్రీరాములునాయక్(47) గత కొన్నేళ్ళ నుంచి పంటలు చేతికందక తీవ్ర అప్పులో కూరుకుపోవడంతో అప్పులబాధ తట్టుకోలేక గురువారం రాత్రి పురుగుల మందుతాగి అపస్మారక స్థితితో ఉండడాన్ని గమనించిన అతని భార్య కుళ్ళాయమ్మ వెంటనే 108 వాహనంలో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యచికిత్స కోసం అనంతపురం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు మృతుని బంధువులు తెలిపారు. కుటుంబ యజమాని ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు చేసిన రోదనలు గ్రామస్తులను కలచివేశాయి. ఆ పేదకుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వలీబాషా తెలిపారు.


మృతిచెందిన రైతు శ్రీరాములునాయక్

## అర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేయాలి

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలో అర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేయాలని బిజెపి మం డల అధ్యక్షులు కుందా శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఎంపిడిఒ యోగానం దరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు చాలా మంది అర్హులైన వారు వున్నారన్నారు. వారు ఈ ఏడాది జనవరిలో దరఖాస్తు చేసుకున్నారన్నారు. కానీ వారికి ఇంత వరకు ఫించన్ మంజూరు కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఫించన్లు మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అంజి, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంపిడిఒకు వినతిపత్రం అంద చేస్తున్న బిజెపి నాయకులు

## చంద్రబాబునాయుడుపై దాడిని ఖండిస్తున్నాం

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త

తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై పుంగనూరు పర్యటనలో వైకాపా కార్యకర్తలు రాళ్ల దాడి చేయడాన్ని యాడికి మండల తేదేపా నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుడు ఎక్కడికైనా వెళ్లే అధికారం వుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తేదేపా గెలుపు ఖాయమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, బిసి సెల్ స్పోక్స్‌పర్సన్ మధురాజు, తాండ్ర విక్రమ్, నీలకంఠారెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.


మాట్లాడుతున్న తేదేపా నాయకులు

## ఇసుక ట్రాక్టర్ సీజ్

యల్లనూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కూచువారిపల్లి గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం సెబ్ పోలీసులు సీజ్ చేశారు. వివరాలు ఇలా వున్నాయి. పుట్లూరు మండలం రంగమ నాయనిపల్లి గ్రామానికి చెందిన రమేష్ యల్లనూరు చిత్రావతి నది నుండి అక్రమ ంగా తరల్కిస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను సెబ్ పోలీసులు కూచువారిపల్లి వద్ద సీజ్ చేసి యల్లనూరు పోలీసుస్టేషన్‌కు అప్పగించారు.


స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్

## గృహలక్ష్మి లబ్దిదారులకు కార్పొరేటర్ రామాంజనేయులచే మహిళలకు అన్నదానం



8వ వార్డులో గృహలక్ష్మి యోజన కింద పేర్లను నమోదు చేసుకునేందుకు హాజరైన మహిళలకు కార్పొరేటర్ రామాంజనేయులు అన్నదానం చేస్తున్నప్పటి దృశ్యం

## ఓపెన్‌స్కూల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వైసిపి కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ అందరికి అందుబాటులో విద్య కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం తపన పడుతున్నారని ఈ ఓపెన్ స్కూల్ కార్యక్రమాన్ని గ్రామ, గ్రామానికి చేరేలా అధికారులు చూడాలన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్య హైస్కూల్ కోఆర్డినేటర్ డి.బాబయ్య మాట్లాడుతూ ఓపెన్‌స్కూల్ ప్రవేశాలకు ఈ నెల చివరి వరకు గడువు వుందన్నారు. వివిధ కారణాల రీత్యా చదువు మధ్యలో ఆపివేసిన వారికి విద్య అందించడమే ఓపెన్ స్కూల్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఓపెన్‌స్కూల్ ద్వారా 10వ తరగతి పూర్తి చేసిన వారు రెగ్యులర్ ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సుల్లో చేరవచ్చన్నారు. ఇంటర్ పూర్తి చేసిన వారు డిగ్రీ, డిఇడి, ఇంజనీరింగ్, పారా మెడికల్, అగ్రికల్చర్, వెటర్నరీ వంటి రెగ్యులర్ కోర్సులు చేయడానికి అర్హులన్నారు. 10వతరగతి, ఇంటర్ పూర్తి చేసిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులని ఆయన తెలిపారు.


పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## పెన్షనర్స్ భవనాన్ని సందర్శించిన మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
ఆగస్టు 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని టీచర్స్ కాలనీలో వున్న పెన్షనర్స్ భవనాన్ని శుక్రవారం మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన రిటైర్డ్ ఉద్యోగులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం పెన్షనర్లు జె.సి దివాకర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.


జె.సి దివాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## మున్సిపల్ చెత్తసేకరణ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిప త్రిఅర్బన్,
ఆగస్టు 4 ప్రభాతవార్త

తాడిపత్రి పురపాలక సంఘానికి అల్ట్రాటెక్ సిమెంట్స్ వారు విరాళంగా అందచేసిన చెత్తసేకరణ వాహనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో చెత్తసేకరణ వాహనానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి టెంకాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చెత్తసేకరణ వాహనం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

## రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అభివృద్ధికి రూ.5 లక్షలు విరాళం - సంస్థ అమృత మహోత్సవాల్లో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి



రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అమృత మహోత్సవాల కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, ఆగస్టు04, ప్రభాతవార్త ; సంగీత, నృత్య, సాహిత్య, నాటక కళారంగాలను ప్రోత్సహిస్తూ సాంస్కృతిక వైభ వాన్ని కాపాడుతున్న బళ్లారి రాఘవ మెమోరియల్ అసోసియే షన్ అభివృద్ధికై రూ.5 లక్షలు విరాళం ఇస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తెలిపా రు. నగరంలోని రాఘవ కళామం దిరంలో ప్రముఖ నాటక కళాకా రుడు బళ్లారి రాఘవ 143వ జయంతిని పురస్కరించుకుని రాఘవ మెమో రియల్ అసోసియేషన్ సంస్థ అమృత మహోత్సవాల సందర్భంగా తెలుగు, కన్నడ నాటక కళాకారులకు ప్రశస్తి ప్రధాన సభలో ప్రసంగించి మాట్లాడారు. బళ్లారి రాఘవ, ఆంధ్ర, కర్ణాటక మాత్రమే కాదు, దేశ విదేశాల్లో తన నటన చాతుర్యంతో భారత దేశానికి కీర్తి ప్రతిష్టతలు తీసుకొచ్చిన మహాకళా పోషకుడని పేర్కొన్నారు. బళ్లారి రాఘవను భారతదేశపు షేక్స్పియర్‌గా అభివర్ణించడంలో తప్పులేదని తెలిపారు. బళ్లారికి ఘనకీర్తిని తీసుకొచ్చిన మహానుభావుడు బళ్లారి రాఘవ పేరిట స్థానిక రాఘవ మెమోరియల్ అసోసియేషన్ వారు కళామందిరంలో నేటికీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కళాకారుల్ని తీర్చిదిద్దుతు న్నాంని, భారతదేశ సంస్కృతి, కళావైభవాన్ని ముందు తరాలకు చాటి చెబుతూ నిరంతరం ఆ కార్యంలో సంస్థ పదాధికారులు కొనసాగుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. బళ్లారి రాఘవ ప్రశస్తిని తెలుగురంగస్థల కళాకారుడు పీవీఎన్ కృష్ణ, విజయ్‌కుమార్‌లకు అందజేశారు. అలాగే బళ్లారి జిల్లాస్థాయి అవార్డులను గుంతకల్‌కు చెందిన నాటక కళాకారుడు చక్రవరం బాలరాజు, లాల్‌రెడ్డి బళ్లారి వారికి అందజేసి సన్మానించారు. కళ కోసం తమ జీవితాన్ని దారపోసిన కళాకారుల్ని గుర్తించి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, అంతర్ రాష్ట్రీయస్థాయి కళాకారులకు ప్రతియేటా రాఘవ ప్రశస్తిని ఇస్తున్నట్లు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం సుబ్బరాజు నాట్య కళాపరిషత్ తిరుపతి వారిచే శ్రీకృష్ణ దేవరాయల పద్య నాటకం ప్రదర్శన జరిగింది. వేదికపై సంస్థ గౌరవాధ్యక్షుడు, ఉపాధ్యక్షులు రమేష్‌గౌడ పాటిల్, హెచ్.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.రామాంజనేయులు, ఎన్.ప్రకాష్, కోలాచలం సంధ్య, పి.ధనుంజయ, ఎన్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

బళ్లారి, ఆగస్టు04, ప్రభాతవార్త ; రాష్ట్ర ప్రభుత్వపు మహత్తర యోజన అయిన గృహలక్ష్మి యోజనకు పేర్లు నమోదు చేసుకునేందుకు స్థానిక 8వ వార్డులో ఆన్‌లైన్ కేంద్రం వద్ద మహిళలు హాజరు కాగా, స్థానిక కార్పొరేటర్ రామాంజనేయులు వారికి భోజనం వ్యవస్థ, తాగునీటి సౌకర్యం కల్పించి, తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. మహిళలకు ప్రతినెల రూ.2 వేలు ఆర్థిక సాయం అందించే రాష్ట్ర ప్రభుత్వపు గృహలక్ష్మి యోజనకు ఆన్‌లైన్‌లో పేర్లను నమోదు చేసుకునే ప్రక్రియ నగరంలో వివిధ చోట్ల జరుగుతున్నదని, ఈ నేపథ్యంలో స్థానిక 8వ వార్డు ఆంధ్రాళ్ ప్రాంతంలో ఆన్‌లైన్ కేంద్రం వద్ద ప్రతినిత్యం సుమారు 200 మంది 300 మంది మహిళలు వచ్చి వరుసక్రమంలో కూర్చొని తమపేర్లు నమోదు చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఆన్‌లైన్ సర్వర్ సమస్య తలెత్తినప్పుడు నమోదు ప్రక్రియలో ఆలస్యం అవుతుంది. ఉదయంపూట వచ్చిన మహిళలు సాయంత్రం వరకు వేచి చూడాల్సి ఉంటుంది. దీనిని గమనించిన కార్పొరేటర్ రామాంజనేయులు మహిళలకు మధ్యాహ్నం భోజనం వ్యవస్థ ఏర్పాటు చేశారు. మహిళలు ఇబ్బంది పడకుండా వారు ఇళ్లకు వెళ్లి తిరిగి వచ్చేందుకు ఆలస్యం అవుతుందన్న ఉద్దేశ్యంతో ఉచితంగా తాను అన్నదానం నిర్వహిస్తున్నట్లు,స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి సూచనతో ఈ కార్యాన్ని కొన సాగిస్తున్నట్లు కార్పొరేటర్ రామంజిని తెలిపారు. మహిళలందరూ గృహ లక్ష్మి యోజనను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి రోజూ 200 మంది వరకు పేర్లు నమోదు చేసుకొని, గుర్తింపు పత్రాలను పొందుతున్నారని తెలిపిన ఆ యన, ఇప్పటివరకు తమవార్డులో 1200 మందికిపైగా గృహలక్ష్మి యోజన కింద లబ్ధిదారులుగా ఎంపికైనట్లు చెప్పారు. వారందరికీ బ్యాంకు ఖాతాలకు రూ.2 వేలను ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ముందుంటాం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్ల ప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ ంలోని 6వవార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. వార్డులోని వృద్ధులను ఆప్యాయ ంగా పలకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వారికి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## నాభూమి - నాదేశం నేలతల్లికి నమస్కారం కార్యక్రమంపై శిక్షణ

యల్లనూరు,
ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవా రం ఎంపిడిఒ వీర్రాజు ఆధ్వర్య ంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి నా భూమి -నా దేశం నేలతల్లికి నమస్కారంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేయబడిన ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు వారిని ఉత్తేజపరిచేందుకు నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమాని ్న ప్రభుత్వం నిర్వహించిందన్నారు. ఈ కార్య క్రమం ఈ నెల 9 నుండి 15వతేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు గీత, కృష్ణవేణి, ఉమాదేవి, సుజాత, మాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## సమస్యలు తెలుసుకున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
ఆగస్టు 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నందలపాడు-1 సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వార్డులోని ఓ వికలాంగునితో కాసేపు ముచ్చటించి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

## 6న కళాకారులకు ఆత్మీయ సత్కారం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

రుద్ర కళాక్షేత్రం ఆధ్వర్యంలో కళాకారులకు ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు కళాక్షేత్రం వ్యవస్థాపకులు సరిత రవీంద్ర తెలిపారు. నగరంలోని జెడ్‌పి ఎదురుగా వున్న సాయిగీత ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 6వతేదీ ఆదివారం సాయంత్రం నాట్యాచార్యుడు పి.విజయ్‌కుమార్‌కు సంగీత విద్యాంసురాలు కె.మాధురి ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సత్కారం అనంతరం కర్ణాటక సంగీత నృత్య కచేరి వుంటుందన్నారు. కార్య క్రమానికి ఆత్మీయ అతిథిగా నాట్యాచార్యుడు కృష్ణమూర్తిరాజు, కూచిపూడి నాట్యాచారిణి రమ్య, హాజరవుతారన్నారు. కార్య క్రమానికి కళావతల్లి బిడ్డలు అందరూ హాజరు కావాలని కోరారు.

## 30 కుటుంబాలు వైసిపిలోకి చేరిక

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపాలో చేశారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిన్నఓబులేసు, బాలగురప్ప, ఓబులేసు, గురుమోహన్, శ్రీకాంత్, గంగన్న, రామాంజి, రామకృష్ణ, ఆదినారాయణ, బాలన్న, లక్ష్మినారాయణ, పుల్లారెడ్డి, వెంకటరాముడు, ప్రసాద్, హరినాథ్‌తో పాటు మరో 15 కుటుంబాల వారు టిడిపి పార్టీని వీడి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, శివరామిరెడ్డి, సంజీవరాయుడు, అవుకు నాగరాజు, రామమోహన్, తలారి నాగేష్, రషీదు, తదితరులు పాల్గొన్నారు.


వైసిపిలో చేరిన వారితో మండల నాయకులు

## అయ్యవారి పల్లి సంఘటనలో ముద్దాయి అరెస్టు

రాప్తాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త

గత నెల 31వ తేది రాత్రి 10:30 గటల సమయంలో రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో హరిజన కుమార్ (32) సన్/ఆఫ్ కుళ్లాయప్ప మాదిగ అనే వ్యక్తిని గ్రామంలో పీర్ల పండుగ సమయంలో జోగి ఎర్రిస్వామి సన్/ఆఫ్ జె.రామకృష్ణయ్య కురుబ అనే వ్యక్తి కొడవలితో తలపై నరికి నాడని కుమార్ భార్య నాగమణి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్, 307 ఐపిసి కేసు నమోదు చేసినట్లు అనంతపురం రూరల్ డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.


ముద్దాయిని చూపుతున్న పోలీసులు

## దాడిచేయాలని చూసిన కిరాయి గూండాలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధయక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద శుక్రవారం వైసీపీ కిరాయి రౌడీలు దాడిపై అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు అనంతపురం నియోజకవర్గంలో ప్రెస్‌మీట్ నిర్వహించిన తెలుగు మహిళలు. ఈ ప్రెస్‌మీట్‌లో వైసీపీ ప్రభుత్వంలో రాక్షస పాలన జరుగుతోందని చంద్రబాబునాయుడు పుంగనూరు నియోజకవర్గంలో చేస్తున్న రోడ్‌షోలో ఆయన మీదికి రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్యా, ఈ చర్యను తీవ్రంగా ఖండించిన తెలుగు మహిళలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జానకి జిల్లా అధికార ప్రతినిధి వసుందర నగర అంగన్‌వాడీ అధ్యక్షురాలు సుజాతక్క పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ మహిళ నేతలు

